అపజయాలూ విజయసోపానాలే

● రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ● ఘనంగా సివిల్ సర్వీసెస్ డే ● పాల్గొన్న పలువురు సీనియర్ అధికారులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పౌర సేవకుడిగా పనిచేయాల్సిన అఖిల భారత స్థాయి అధికారి అనేక సవాళ్లను ఎదుర్కొంటాడని, నిజాయితీ, విశ్వసనీయత, యథార్థత, నమ్మకం వంటి విలువలతో తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించి, అపజయాలతో నేర్చుకోవడంతోనే విజయం సాధించవచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్, రిటైర్డ్ ఐఏఎస్ డి. సుబ్బారావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శుక్రవారంనాడు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ డే (పౌర సేవా దినోత్సవం)లో ఆయన పాల్గొని ప్రసంగించారు. వాస్తవికతతో సన్నిహితంగా ఉండాలని, మెజారిటినీ వినడంద్వారా సత్యాన్ని గుర్తిస్తూ విజయాలకు చేరుకోవాలని సూచించారు.

అధికార పరిధిలో అనేక అంశాల్లో జ్ఞానం పొందడం సాధ్యం కానప్పటికీ క్షేత్రస్థాయి అనుభవం సానుకూల ప్రయోజనాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలతో వ్యవహరించే విస్తృతమైన అనుభవాలు పరిగణలోకి తీసుకునే, రాజకీయ జోక్యాన్ని అధిగమిస్తూ, తన బలంతో వ్యవహారాలు చక్కదిద్దాలని సూచించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ మాట్లాడుతూ ఉక్కు చట్రంగా పరిగణించబడుతున్న సివిల్ సర్వీసు సేవలు గతంలోవలె కాకుండా సరళీకరణ కాలం తర్వాత ప్రపంచ ప్రశంసలు పొందిందన్నారు. ఇటీవలి కాలంలో న్యాయ సంబంధిత క్రియాశీలత, బహుళ వాటాదారులతో ఇంటర్ఫ్యూలు, మీడియా పాత్ర మొదలైనవి సివిల్ సర్వెంట్ల విధి నిర్వహణను మరింత సవాళ్లుగా మార్చాయని చెప్పారు. అంతర్గత, బాహ్య వాతావరణంలో జరుగుతున్న మార్పులను ప్రతిబింబించే అవకాశంగా పౌర సేవా దినాన్ని జరుకుంటున్నామన్నారు. సామర్థ్యాలలో మెరుగుదల గుర్తింపు వంటి చర్యలు మారుతున్న ప్రపంచంలో పనిలో కొనసాగింపుగా జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ అవార్డులను జూన్2న, లేదా స్వాతంత్ర్య దినోత్సవాన అందజేయనున్నట్లు ప్రకటించారు. ఇందులో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, హరిత హారంలతోపాటు సాధారణ వర్గం, నవకల్పనల వర్గాల్లో భాగంగా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతీ విభాగంలో వ్యక్తులు, సమూహాలు, విభాగాలు, జిల్లాలకు స్క్రీనింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తామని చెప్పారు.

అఖిల భారతస్థాయి అధికారులు భయాన్ని వీడి తమ విధులను పరస్పర మద్దతుతో కొనసాగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కృషి చేసిన అధికారులకు సీఎం కేసీఆర్ పంపిన సందేశాన్ని ఆయన చదివి వినిపించారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్ రూపొందించిన ఛాయచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. మాజీ సీఎస్ మోహన్ కందా రచించిన విపత్తు నిర్వహణలో భారత దేశం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారులు షాలినీ మిశ్రా, డాక్టర్ క్రిస్టినా, జయేస్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

గడువుకు ముందే ఎన్నికలు



● రాష్ట్రంలో పరిస్థితిపై సర్వే చేయించా ● టీడీపీకి ఓట్ల శాతం పెరిగింది ● వైకాపాకు తగ్గింది ● ప్రతి జిల్లాలో బహిరంగ సభలు జరపండి ● ఎన్నికల శంఖారావాన్ని పూరించండి ● తెదేపా సమన్వయ కమిటీ భేటీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: శాసనసభ, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిపేందుకు భారతీయ జనతాపార్టీ ప్రణాళికలు రూపొందిస్తోందని అందులో భాగంగానే రాష్ట్రంలోనూ ముందస్తు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన మంత్రులు, పార్టీ సీనియర్లను ఆదేశించారు. మంత్రిమండలి సమావేశానికి ముందు నిర్వహించే పార్టీ సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి అధికార నివాసంలో జరిగింది.

ఈ సమావేశానికి మంత్రులతో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు, సీనియర్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ముందస్తు ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకేసారి ఎన్నికలు జరిగే రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. 2018 చివరిలో సార్వత్రిక ఎన్నికలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయని చంద్రబాబు చెప్పారు. ఇకనుంచి తాను పార్టీ కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తానని, ప్రతిరోజూ సాయంత్రం 6 తర్వాత పార్టీ పటిష్ఠత, ఇతర అంశాలపై దృష్టిసారించి దిశానిర్దేశం చేస్తానని చెప్పారు.

రాష్ట్రంలో ఆయా పార్టీల బలబలాలు, తాజా పరిస్థితిపై తాను సర్వే నిర్వహించానని చెప్పారు. గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లను పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీకి 16.13 శాతం ఓట్లు పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ వైకాపా పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతోందని ఈ పార్టీ గతంలో సాధించిన ఓట్లశాతం కన్నా 13.45 శాతం ఓట్లు వస్తాయని సర్వేలో వెల్లడైందని చంద్రబాబు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఒకశాతం ప్రజలు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. వైకాపాకన్నా కాంగ్రెస్ పార్టీ కాస్త బల పడిందని అన్నారు. వైకాపా అధినేత జగన్‌ను ప్రజలు విశ్వసించడం లేదని, అందుకే ఆ పార్టీలో ఉన్న వారు నెమ్మదిగా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని చెప్పారు. సర్వేలో వెల్లడైన ఫలితాలను బట్టి చూస్తుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత పతనావస్థకు చేరుకుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఓట్లశాతం గణనీయంగా పెరుగుతోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాపట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారని చెప్పారు. వైకాపా ఓటు బ్యాంకు కాంగ్రెస్‌వైపు మళ్ళుతోందని ప్రజలు వైకాపాను నమ్మడం లేదని ఆయన చెప్పారు. గడువుకు ముందే ఎన్నికలు వస్తుండడంతో పార్టీ సీనియర్లు, మంత్రులు ఇందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, ఎన్నికల ప్రచారానికి నాంది పలకాలని ఆయన పిలుపునిచ్చారు. ఇకనుంచి ప్రతి జిల్లాలో భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టాలని సభలను నిర్వహించే బాధ్యతను ఆయా లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌ఛార్జి మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఈ సభ ద్వారా గత మూడేళ్ళలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలని కోరారు. కట్టు బట్టలతో కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని, అయినా ఎన్నికల సమయంలో పార్టీ ప్రకటించిన హామీలన్నింటినీ నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజానీకానికి చెప్పి తిరిగి వచ్చే ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు వారిని కోరాలని సూచించారు.

ఎన్నికలకు సమయం దగ్గరలో ఉందని నేతలంతా తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పార్టీలోని కొందరు సీనియర్లను పదేపదే హెచ్చరిస్తున్నా వారి వైఖరిలో మార్పు కనిపించడంలేదని పాత పద్ధతిలోనే వ్యవహరిస్తున్నారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకనైనా మార్పు రాకపోతే తాను ఏం చేయాలో అది చేసి చూపిస్తానని హెచ్చరించారు. కొందరు నేతలు పార్టీ అన్నా, ప్రభుత్వ కార్యక్రమాలన్నా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అటువంటి వారిని ఇక ఉపేక్షించనని హెచ్చరించారు. నేతలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించరాదని ఇది తాను చివరి హెచ్చరికగా చెబుతున్నానని ఇప్పటికైనా మార్పు రాకపోతే ఇక చేసేదేమీ లేదని అన్నారు.

తాము బాగు పడితే చాలునన్న దృక్పథంతో పార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక విషయంలో ఇలాగే జరిగిందని కొందరు నేతలపై ఇసుక వ్యవహారానికి సంబంధించి ఆరోపణలు వస్తే దాన్ని బాగు చేయడానికి తానెంత కష్టపడ్డానో మీకు తెలియదని ఆయన సమావేశంలో పాల్గొన్న సీనియర్లు, మంత్రులను ఉద్దేశించి అన్నారు. విజయనగరం జిల్లాలో ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడంపట్ల ఆయన ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. ఈ జిల్లా నుంచి ఇటీవలే మంత్రివర్గంలోకి తీసుకున్న సుజయకృష్ణరంగారావుకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్ సమావేశానికి డుమ్మా కొట్టారన్న విషయం తనకు తెలుసునని, ఇక నుంచి ఇలా చేస్తే బాగుండదని హెచ్చరించారు. వైకాపా నుంచి తెదేపాలో చేరిన ఎమ్మెల్యేలు, నాయకులు, కిందిస్థాయి నేతలను కలుపుకునిపోయి పార్టీ పటిష్ఠతకు పనిచేయాలే తప్ప అనునిత్యం వారితో గొడవలకు దిగి వాతావరణాన్ని కలుషితం చేయవద్దని హెచ్చరించారు.

దళిత గిరిజనులు తెలుగుదేశం పార్టీకి ఓటుబ్యాంకుగా లేరన్న అభిప్రాయాన్ని తొలగించాలని ఈ వర్గాలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా వారికి మరింత చేరువ కావాలని తద్వారా వారి ఓటుబ్యాంకు పెరుగుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తంచేశారు. కొందరు నేతలు చేసిన చెడు పనులవల్ల పార్టీ, ప్రభుత్వంపై అపప్రద వచ్చిందని వాటిని తొలగించేందుకు తాను ఎంతో ప్రయత్నించానని చెప్పారు. దళిత, గిరిజనులు తెదేపాకు ఓటుబ్యాంకు కాదన్న ఆలోచనను పక్కనబెట్టి ఆ వర్గాలకు ఇంకా ఏం చేయాలో సూచనలు, సలహాలు చేస్తే బాగుంటుందని చంద్రబాబు నేతలకు హితవు పలికారు.

మంచి నాయకత్వాన్ని తీసుకురండి: లోకేష్

పార్టీ సంస్థాగత ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి నాయకత్వాన్ని ఎంపిక చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, పంచాయితీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ పార్టీ సీనియర్లను, మంత్రులను కోరారు. గ్రామ కమిటీ ఎన్నికలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి నాయకత్వాన్ని ఎంపిక చేయడం ద్వారా పార్టీ బలోపేతమవుతుందని ఈ దిశగా సీనియర్లు, మంత్రులు పనిచేయాలని కోరారు. ఆయా లోక్‌సభ నియోజకవర్గాలకు ఎంపిక చేసిన ఇన్‌ఛార్జి మంత్రులు తమ పరిధిలోని మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి సంస్థాగత ఎన్నికల ప్రక్రియను త్వరితగతిన ముగించాలని స్వయంగా గ్రామాలకు వెళ్ళి మంచి నాయకత్వాన్ని పెంపొందించాలని కోరారు. మంత్రిగా లోకేష్ బాధ్యతలు చేపట్టాక అధికారుల్లో కొంత చలనం వచ్చిందని ఒకరిద్దరు మంత్రులు ఆయనను ప్రశంసించేందుకు ప్రయత్నించగా చంద్రబాబు వారిని వారించడంతో పాటు హెచ్చరికలు జారీచేశారు. పొగడ్తలు, ప్రశంసలు పక్కనబెట్టి పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఆయా మంత్రిత్వ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని లోపాలు ఎత్తిచూపితే అధికారులు దారికొస్తారని అలా కాకుండా వ్యవహరిస్తే వారు మాట కూడా వినరని పేర్కొన్నారు.

హైకోర్టు న్యాయవాదుల ఆందోళన

హైదరాబాద్, కెఎన్ఎన్ : హైకోర్టువద్ద న్యాయవాదులు ఆందోళనకు దిగారు. అడ్వకేట్ అమెండ్‌మెంట్ బిల్-2017ను రద్దు చేయాలని కోరారు. న్యాయవాదులు సమ్మెలు చేస్తే రూ.3 లక్షలు పెనాల్టీ విధించడం అన్యాయమన్నారు. విధులు బహిష్కరిస్తే మూడేళ్ల జైలు శిక్ష విధించడం సిగ్గుచేటని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రంగారెడ్డి కోర్టులోనూ...

రంగారెడ్డి జిల్లా కోర్టులో శుక్రవారం న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. లా కమిషన్ ఆఫ్ ఇండియా రికమండ్ చేస్తున్న అడ్వకేట్ అమెండ్‌మెంట్ యాక్ట్- 2017ను పార్లమెంటులో ఆమోదం పొందకుండా చూడాలని విధులను బహిష్కరించి తమ నిరసన తెలిపారు.

మరో 40 మంది కానిస్టేబుళ్ల ఎంపిక

హైదరాబాద్, కెఎన్ఎన్ : కానిస్టేబుళ్ల నియామకాల్లో పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు సమీక్షించింది. మరో 40 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నియామకాలను సవాల్ చేసిన 153 మందిలో 28 మంది అభ్యర్థులను, సవాల్ చేయని మరో 12 మంది అభ్యర్థులను ఎంపికచేసినట్లు అధికారులు వెల్లడించారు. పోలీస్ రిక్రూట్ మెంట్ వింగ్‌లో తొలిసారిగా ఓపెన్ చాలెంజ్ ఆప్షన్ ఇవ్వడం జరిగింది. మహిళా రిజర్వేషన్లను తొలిసారిగా ఇంట్రడ్యూస్ చేశారు.

అన్నదాతను రోడ్డున పడేస్తున్నారు

● ఏపీ సర్కార్‌పై బొత్స ధ్వజం ● 1, 2 తేదీల్లో జగన్ రైతు దీక్ష



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కూడా చెల్లించకుండా అన్నదాతను చంద్రబాబునాయుడు సర్కారు రోడ్డున పడేస్తోందని వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఆందోళన వెలిబుచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో బొత్స మాట్లాడుతూ వ్యవసాయం శుద్దదండగ అనే ఆలోచనను చంద్రబాబు సార్థకం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు రూ. 5వేలకోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తాం.. పంటలకు గిట్టుబాటు ధర రానపుడు ప్రభుత్వమే మద్దతు ధరను కల్పిస్తుందని చంద్రబాబు ప్రగల్భాలు పలికారన్నారు. మూడేళ్లుగా ధరలస్థిరీకరణ నిధి ఊసు కూడా లేదన్నారు. కంది, మిరప, పసుపు తోపాటు టమోట, మామిడి పండించే రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసినా చలనం రాలేదన్నారు. మార్కెట్ ద్వారా కొంటాం.. సీసీఐ ద్వారా కొంటాం అంటూ చంద్రబాబు ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ప్రభుత్వ మెడలు వంచైనా రైతు పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని గుంటూరు వేదికగా ప్రతిపక్షనేత జగన్ రైతుదీక్ష చేయనున్నారన్నారు. ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించతలపెట్టిన ఈ దీక్షను కొన్నికారణాల వల్లమే 1, 2 తేదిలకు మార్చడం జరిగిందన్నారు. నూటికి 80శాతం మంది రైతులు దళారులకు పంటను అమ్ముకుని మోసపోతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీగా రైతుల తరపున పోరాడుతుంటే చంద్రబాబు రాజకీయ ఉద్దేశాలతో తమపబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు.

సోషల్ మీడియాను చూసి వణుకు

● ఏపీ సీఎం చంద్రబాబునాయుడుపై వైకాపా నేత భూమన ఎద్దేవా



హైదరాబాద్, ఆంధ్రప్రభ : సోషల్ మీడియాలో ప్రభుత్వ అన్యాయాలు అక్రమాలపై వస్తున్న విమర్శలను తట్టుకోలేక ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వణికి పోతున్నారని వైకాపా ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కావటం తట్టుకోలేక సోషల్ మీడియానే నిషేధించాలని చంద్రబాబు తనయుడు లోకేశ్ ప్రకటించారన్నారు. గూగుల్‌లో పప్పు ఆంధ్ర ప్రదేశ్ అని కొట్టగానే లోకేశ్ ఫొటో వస్తుందన్నారు. గూగుల్‌ను కూడా బ్యాన్ చేస్తారా, అంత శక్తి మీకుందా అని చంద్రబాబును లోకేశ్‌ను ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక దేశంగా భావిస్తున్న చంద్రబాబు పాకిస్థాన్, ఇరాక్ లాంటి దేశాల్లో సామాజిక మాధ్యమాలను నిషేధించినట్టుగా ఇక్కడ కూడా నిషేధించాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌ను తనకు అనుకూలంగా మార్చుకున్న చంద్రబాబు ఫిప్త్ ఎస్టేట్‌గా, వాయిస్ ఆఫ్ ది పీపుల్‌గా పేరుగాంచిన సోషల్ మీడియా గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇదే సామాజిక మాధ్యమాల ద్వార తమ పార్టీనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అత్యంత దారుణంగా దాడి చేసి చంద్రబాబు ప్రయోజనం పొందారన్నారు. రాష్ట్రంలో కులాల మధ్య కుంపటి పెట్టి చంద్రబాబు రాక్షస ఆనందాన్ని పొందుతున్నారన్నారు. అనంత ఎంపి జేసీ దివాకర్ రెడ్డి రాక్షస భాష వినిరాయలసీమ ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారన్నారు. వైకాపా ఒక కులానికి మతానికి ప్రాతినిధ్యం వహించే పార్టీ కాదన్నారు. చంద్రబాబులాగా జగన్‌కు కుల పిచ్చి లేదని భూమన పేర్కొన్నారు.

ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

హైదరాబాద్, కెఎన్ఎన్ : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శుక్రవారం కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహ్రెయిన్ వెళ్తున్న ప్రయాణికుడి నుంచి 931 గ్రాముల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం రూ.28 లక్షల విలువ ఉంటుందన్నారు. సదరు ప్రయాణికుడు జెడ్డా నుంచి హైదరాబాద్ మీదుగా బహ్రెయిన్ వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు.

సీఈ లాకర్లలో నగలు స్వాధీనం

హైదరాబాద్, కెఎన్ఎన్ : ఆదాయానికి మించి ఆస్తుల కేసులో సీఈ జగదీశ్వర్‌రెడ్డిపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. గురువారం రెండు లాకర్లు తెరిచిన ఏసీబీ అధికారులు శుక్రవారం మరో మూడు లాకర్లు తెరిచారు. ఆ లాకర్లలో రూ.40 లక్షల విలువైన ఆభరణాలు పొదిగిన 57 తులాల బంగారు నగలను గుర్తించారు. రూ.22 లక్షల పోస్టల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రూ. 20 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ ఉన్నట్లు విచారణలో తేలింది.

మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోళ్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోళ్లకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో రైతులనుంచి 2,50,00 క్వింటాళ్ల పసుపు పంటను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ నెల 2నుంచి కొనుగోళ్లు ప్రారంభించి జూన్ 7వరకూ కొనసాగించనుంది.

GATI
Regd. & Corp. Office: Plot No. 20, Survey No. 12, Kothaguda, Kondapur, Hyderabad – 500 084
Ph.: 040 71204284, Fax: 040 23112318
E-mail: investor.services@gati.com | www.gati.com
CIN: L63011TG1995PLC020121

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 29 & 47 యొక్క ఏర్పాటును అనుసరించి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మార్చి 31, 2017తో ముగిసిన సంవత్సరం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్) ఇతర విషయాలతో పాటు పరిశీలించుట మరియు ఆమోదించుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం శనివారం మే 6, 2017న జరగనున్నది
ఈ ప్రకటన యొక్క ఒక ప్రతి కంపెనీ వెబ్‌సైట్ www.gati.com మరియు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్లు www.bseindia.com & www.nseindia.comలో కూడా ఉంచబడినది.

Place: Hyderabad
Date: 20.04.2017

for GATI LIMITED
Amit Pathak
Company Secretary

న్యూలాండ్ లేబొరేటరీస్ లిమిటెడ్
(CIN: L02410TG1990PLC011758)
నమోదిత కార్యాలయం : సనాలి ఇన్ఫోపార్క్, 'ఎ' బ్లాక్, గ్రౌండ్‌ఫ్లోర్
8-2-120/113, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్ -500 034
టెలిఫోన్ : +91-40-30211600; వెబ్‌సైట్ : www.neuland.com

NEULAND

ప్రకటన

సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 29 అనుసరించి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మార్చి 31, 2017తో ముగిసిన సంవత్సరం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలను ఇతర విషయాలతో పాటు పరిశీలించుట మరియు రికార్డులోకి తీసుకొనుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం శుక్రవారం మే 12, 2017న జరగనున్నది.

న్యూలాండ్ లేబొరేటరీస్ లిమిటెడ్ తరపున
సం/- శారద భమిడిపాటి
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం : హైదరాబాద్
తేది : ఏప్రిల్ 21, 2017

INDIAN RAILWAYS
Honouring the Champions with National Award for their OUTSTANDING SERVICES

62nd Railway National Awards Function 2017

Suresh Prabhakar Prabhu
Minister of Railways
will felicitate the winners
on 22nd April, 2017 at 4:30 pm onwards
at Sri Sathya Sai Soubhagyam, Centre for Human Development
Sector-2, Naya Raipur, Chhattisgarh
In the gracious presence of
Manoj Sinha
Minister of State (I/C) for Communications &
Minister of State for Railways
&
Rajen Gohain
Minister of State for Railways

LIST OF NATIONAL AWARDEES

Name		Designation
Sanjay Basanna Bansode	Central Railway	Track Maintainer Gr.III
Nanhe Yadav		Constable
Ajay Kumar Mishra		Protocol Assistant
Nitin Nilkanth Telang		Head Travelling Ticket Examiner
Ms. Sushila Chanu		Sr. Ticket Collector
K. Narendran		Sr. Section Engineer/Sig.
Dhrubajyoti Sengupta		Deputy Chief A/Cs Officer (Gnrl.)
Sukhendu Chatterjee	Eastern Railway	Loco Pilot
Nantu Chakraborty		Head Constable
Debashis Banerjee		Sr. Section Engineer
Dr. (Smt.) Angira Dasgupta		Sr. Divisional Medical Officer
Ajay Kumar		Dy. Chief Engineer (Const.)
Dinesh Ram	East Central Railway	Track Maintainer Gr. III
Abhay Kumar Singh		Chief Controller
Birendra Prasad Singh		Chief Inspector of Ticket
Alok Kumar Jha		Sr. Divisional Engineer
Shravan Kumar		Sr. Divisional Mech. Engr. (C&W)
Om Shankar Prasad		Sr. Divisional Electrical Engineer
Ujjawal Anand		Sr. Divisional Personnel Officer
D. Tharakeswar Rao	East Coast Railway	Goods Guard
Baikunthanath Panda		Sr. Section Officer (A/C-s)
Dinesh Kumar		Divisional Mechanical Engineer (Frt.)
K.V.S.R.K. Kishore		Sr. Divisional Operations Manager
Jitender Kumar	Northern Railway	Waiter Khalasi
Jai Shankar		Mali
Sahil Dogra		Goods Guard
Manvendra Sahai		Inspector
Smt. Sunanda Sharma		Chief Matron
Sunil Dutt Sharma		Sr. Section Engineer/Works
Alok Mishra		Deputy Chief Materials Manager
Mrs. Shilpi Bishnoi		Deputy Chief Commercial Manager
Smt. Rohita Mishra		Sr. Electronic Data Processing Manager
Vineet Jain		Sr. Divisional Personnel Officer
S. Louis Amuthan		Sr. Divisional Security Commissioner
Pankaj Kumar Gupta		Sr. Divisional Engr. (Coord.)
Vikas Srivastav		Sr. Divisional Signal & Telecom Engr./Coord.
Sawai Lal	North Central Railway	Trackman
R.S. Shukla		Loco Pilot
Vinit Kumar Seth		Technician Gr. I
Saiyed Arif Husain Rizvi		Asst. Executive Elect. Engr./Loco.
Ahmed Wasi Khan		Deputy Chief Mechanical Engr.
Sanjeev Yadav	North Eastern Railway	Track Maintainer Gr. IV
Vivek Prakash		Sr. Section Engineer
Rajeev Agrawal		Deputy Chief Engineer (Const.)
Manindra Nath Rai		Deputy Chief Vigilance Officer/Traffic
Bunna Soren	Northeast Frontier Railway	Track Maintainer Gr. IV
Sanjay Ram		Pointsman-A
Dharani Dhar Das		Chief Ticket Inspector
Arambam Boby Singh		Office Superintendent
Kapil Jambhulkar		Sr. Div. Mech. Engr./ Diesel
Ramkesh Meena	North Western Railway	Track Maintainer Gr. III
Jitendra Vishwarkarma		Technician Gr. III
Manohar Singh		Executive Engineer (Const.)
Dr. Poonam Sharma		Deputy Chief Medical Director
S. Velayutham	Southern Railway	Motorman
C Nagarajan		Chief Pharmacist
Ms. Syamala Rangarajan		Assistant Financial Advisor
C.C. Joy		Sr. Divisional Mechanical Engineer
Brajesh Kumar	South Eastern Railway	Track Maintainer Gr. IV
Ashit Chandra Das		Technician Gr. I
Asis Kumar Misra		Assistant Area Mgr.
Mukesh Kumar	Southeast Central Railway	Asst. Loco Pilot
Smt. Sumitra Pal		Sr. Section Officer (A/C-s)
Ravish Kumar Singh		Sr. Divisional Operations Mgr.
Mrs. Darshnita B. Ahluwalia		Sr. Divisional Personnel Officer
N. Murali Yadav	South Western Railway	Sr. Section Officer (A/C-s)
Vishwanatha Naik. K.		Chief Office Superintendent
K. Ravichandran		Deputy Chief Engr. (Const.)
Sridharamurthy N.S.		Sr. Divisional Commercial Mgr.
J. Prabhanjana Kumar		Sr. Section Engineer
Anand Kuvalekar	Western Railway	Sr. Section Engineer
Shiv Charan Bairwa		Deputy Chief Engineer (Const.)
Nilotpal Dey		Chief Works Manager
Pawan Kumar Singh		Sr. Divisional Operations Manager
Smt. Aarti Singh Parihar		Sr. Divisional Commerc